క్లుప్తంగా

డీసీసీబీ వైస్‌చైర్మన్, సర్పంచ్ దంపతుల రాజీనామా


వెంకటేశ్వరరావు


రుక్మిణమ్మ

మధిర: మండలంలోని ఖమ్మంపాడుకు చెందిన దొండపాటి వెంకటేశ్వరరావు - రుక్మిణమ్మ దంపతులు గురువారం తమ పదవులకు రాజీనామా చేశారు. ఖమ్మంపాడు పీఏసీఎస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన వెంకటేశ్వరరావు ఆతర్వాత డీసీసీబీ వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఆయన సతీమణి రుక్మిణమ్మ ఖమ్మంపాడు సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు ప్రజలకు సేవ చేశామని తెలిపారు. క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకోవాలనే నిర్ణయంలో భాగంగా పదవులకు రాజీనామా చేశామని, బీఆర్‌ఎస్‌లో సాధారణ కార్యకర్తలుగా కొనసాగుతామని వెల్లడించారు. కాగా, దళితబంధు, గృహలక్ష్మి పథకాలు అర్హులకు అందలేదనే అసంతృప్తితో వారు ఉన్నట్లు తెలియగా, అసెంబ్లీ ఎన్నికల సమయాన రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది.

బాబా ఆలయాల్లో పూజలు

ఎర్రుపాలెం: మండలంలోని తక్కెళ్లపాడు, భీమవరం, ఎర్రుపాలెం గ్రామాల్లో శ్రీసాయిబాబా ఆలయాల్లో గురువారం అర్చకులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృతాలతో అభిషేకాలు చేశారు. మండలకేంద్రంలోని శ్రీ సాయిబాబా ఆలయంలో ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కంచర్ల వెంకటస్వామి పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలోని రాజీవ్‌నగర్ శ్రీ విజయదుర్గా అయ్యప్పస్వామి దేవాలయం 8వ వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి, అయ్యప్పస్వామికి అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తుంబూరు వెంకటరెడ్డి, చల్లగుళ్ల నర్సింహారావు, సూరిశెట్టి పాపారావు, ఉడతనేని అప్పారావు, ధర్మకర్త చలసాని హరీష్, వీరిశెట్టి సురేష్, ఆర్‌వీఆర్, భక్తులు పాల్గొన్నారు.

హామీలు మరిచిన బీఆర్‌ఎస్


ప్రచారం నిర్వహిస్తున్న బీఎస్పీ నాయకులు

ఏన్కూరు: ఎన్నికల హామీలను బీఆర్‌ఎస్ మరిచిందని బీఎస్పీ వైరా నియోజకవర్గ అభ్యర్థి బాణోతు రాంబాబు నాయక్ తెలిపారు. మండల కేంద్రంలో గురువారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఎస్పీ అధికారంలోకి వస్తే ఐదు సంవత్సరాలలో పదిలక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. ప్రతీ మహిళా కార్మికులకు రైతులకు ఉచిత వాషింగ్ మిషన్ స్మార్ట్‌ఫోన్స్, డ్రైవింగ్ శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యంగళ నరేష్, బాణోతు రజిని, కాంపాటి రవి, మడుగుల శరత్, నారపాగు ఉదయ్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ఎర్రుపాలెం: మండలంలోని పెగళ్లపాడు, అయ్యవారిగూడెం గ్రామాలకు చెందిన విజయ్‌రాజు, భవానిలకు ప్రభుత్వం నుండి మంజూరైన రూ.36 వేల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు గురువారం కాంగ్రెస్ మండలాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారు నరసింహారావు, అనుమోలు వెంకటకృష్ణారావు, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సగ్గుర్తి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో సర్టిఫికెట్లు జారీ చేయాలి

ఎర్రుపాలెం: విద్యార్థులకు సర్టిఫికెట్లను రెవెన్యూ కార్యాలయం నుంచి సకాలంలో జారీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య కోరారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... డీటీ డిప్యూటేషన్‌లో ఉండటంతో విద్యార్థులకు సమయానికి సర్టిఫికెట్లు అందడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యరమల శ్రీనివాసరెడ్డి, సగ్గుర్తి సంజీవరావు, నాగులవంచ వెంకట్రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

రక్షణ లేకుంటే లక్ష్యమెలా..?

ఎండుతూ.. ఎదగని హరితహారం మొక్కలు

- పిచ్చిమొక్కల నడుమ సంరక్షణ కరువు
- చర్యలపై అధికారులు నిర్లక్ష్యం


పిచ్చిమొక్కల నడుమ హరితహారం మొక్కలు


నాగార్జున సాగర్ కెనల్ కట్టపై ఎండిపోయిన మొక్కలు

వేంసూరు: హరిత తెలంగాణ లక్ష్యంగా పచ్చదనం పెంపొందించేందుకు చేపట్టిన హరితహారం కార్యక్రమం అధికారుల నిర్లక్ష్యంతో అబాసు పాలవుతోందన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఆయా గ్రామాల పరిధిలో టార్గెట్ల కోసం అధికారులు పోటీపడి మొక్కలు నాటుతున్నా.. సంరక్షణ చర్యలు తీసుకోకపోవడంతో మొక్కలు ఎదగకపోగా... నిలువనా ఎండిపోతున్నాయి. నాటిన తర్వాత మొక్కల సంరక్షిస్తేనే లక్ష్యం నెరవేరుతుందని అధికారులు, ప్రజాప్రతినిధులు మాటలు చెబుతున్నారే తప్పా పట్టించుకున్న దాఖాలాలు తక్కువేనని చెప్పాలి. ఏటా మొక్కలు నాటేందుకు రూ.లక్షలు వెచ్చించిన వాటి సంరక్షణపై దృష్టి సారించడంలేదని విమర్శలున్నాయి.

26 మండలాలు.. 44 వేల మొక్కలు

వేంసూరు మండలంలోని 26 గ్రామా పంచాయతీల్లో 2022-2023లో 44,000 మొక్కలు నాటారు. అయా గ్రామాల్లో బండ్ ప్లాంటేషన్‌లో 17,350, హర్టికల్చర్ ప్లాంటేషన్‌లో 14840, సంపద వనాల్లో 2000, కమ్యూనిటీ ప్లాంటేషన్‌లో 5,550, ఎవెన్యూ ప్లాంటేషన్‌లో 4,260 మొక్కలు నాటారు. లక్షలు ఖర్చు చేసి నాటిన మొక్కలు సక్రమంగా రక్షించకపోవడంతో చాలా చోట్లు ఎండి పోవడం, పిచ్చి మొక్కల మధ్య ఉన్నాయి.

గుంతలే మిగిలాయి..

మండలంలోని పలు గ్రామాల్లో రోడ్లకు ఇరువైపుల, అంతర్గత రహదారుల వెంట, కాల్వ కట్లపై నాటిన మొక్కలు ఎండిపోతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపంతో రక్షణ లేకుండాపోయింది. పలు గ్రామాల్లో నాటిన మొక్కలకు నీరు సక్రమంగా అందించకపోవడంతో ఎండిపోతున్నాయి. ఎన్ఎస్‌పీ, కాకర్ల మేయర్‌తో పాటు పలుగ్రామాల్లో రోడ్ల వెంట మొక్కలు ఎండిపోతున్నాయి. పంచాయితీలకు వాటర్ ట్యాంకర్ కేటాయించినా సంరక్షణపై దృష్టి సారించడంలేదు. దీంతో మొక్కలు ఎండి ఖాళీ గుంతలు మిగులుతున్నాయి.

మొక్కలపై నిర్లక్ష్యం..

రూ.లక్షలు ఖర్చు చేసి పెంచిన మొక్కలతో పాటు వేలాది రూపాయిలతో ఇతర ప్రాంతల నుంచి కొనుగోలు చేసిన వాటిపై నిర్లక్ష్యంగా ఉండటంతో ఎండిపోతున్నాయి. మండలంలో నాగార్జున సాగర్ కాలువ కట్ట వెంట ఇక్కడ చూసిన ఎండిన మొక్కలే కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు సంరక్షణపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజాధనం వృథా..



రూ.లక్షల రూపాయిల ఖర్చు చేసి నాటుతున్న మొక్కలు పలు గ్రామాల్లో నీరులేక ఎండిపోతున్నాయి. అధికారులు సరైన సంరక్షణ చర్యలు తీసుకోవపోవడంతో ప్రతీ ఏటా ప్రజాధనం వృధా అవుతుంది. అధికారులు నిర్లక్ష్యం వీడి మొక్కల సంరక్షణ దృష్టి సారించాలి

– జంగ జమలయ్య, చౌడవరం

రక్షణ చర్యలు చేపడతాం

మొక్కల సంరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. వర్షాలు లేకపోవడంతో కొంత మేర ఇబ్బందిగా ఉంది. ట్రాక్టర్లతో నీరు అందించాలని సూచించాం. క్షేత్రస్థాయి పరిశీలించి మొక్కల సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు చేపడతాం

– రమేష్, ఎంపీడీఓ, వేంసూరు

వైరాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

- ఎంపీలు నామా, పార్థసారథిరెడ్డి


మాట్లాడుతున్న ఎంపీ పార్థసారథిరెడ్డి, పక్కన ఎంపీ నాగేశ్వరరావు తదితరులు

వైరా: వైరా బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గాన్ని ఇప్పటి కంటే రెట్టింపు అభివృద్ధి చేస్తామని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి తెలిపారు. వైరాలో గురువారం నిర్వహించిన బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ గెలుపే ధ్యేయంగా పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న నేపథ్యాన కార్యకర్తలు ఇంటింటా వివరించాలని తెలిపారు. బీఆర్‌ఎస్‌లో అన్ని వర్గాలను కలుపుకుని ఐక్యంగా పని చేయాలని సూచించారు. సీఎం కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని వారు తెలిపారు. ఈ సమావేశంలో వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్, అభ్యర్థి మదన్‌లాల్, రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

మనస్పర్థలు వీడుదాం..

కారేపల్లి/ కొణిజర్ల: మనస్పర్థలు వీడి, బీఆర్‌ఎస్ గెలిపే లక్ష్యంగా పని చేద్దామని మాజీ ఎమ్మెల్యే, వైరా బీఆర్‌ఎస్ అభ్యర్థి బాణోతు మదన్‌లాల్ అన్నారు. గురువారం కారేపల్లి వైఎస్ఎన్ గార్డెన్‌లో, కొణిజర్ల తన క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోసపూరిత వాగ్దానాలు ఎండగడుతూ, బీఆర్‌ఎస్ ప్రవేశపెట్టిన పథకాలు వివరించాలన్నారు. కారెపల్లిలో ఎంపీపీ మాలోతు శకుంతల, జెడ్పీటీసీ వాంకుడోతు జగన్‌నాయక్, మండలాధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సంతగుడి చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, మాజీ మండలాధ్యక్షుడు తోటకూరి పిచ్చయ్య, సొసైటీ ఉపాధ్యక్షుడు ధరావత్ మంగీలాల్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు భుక్యా రంగారావు, ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ధరావత్ పాండ్యానాయక్, మండల కోఆప్షన్ మెంబర్ ఎండీ హనీఫ్, మాలోతు కిషోర్, కొణిజర్లలో పార్టీ మండలాధ్యక్షుడు చిరంజీవి, జెడ్పీటీసీ కవిత, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కమల్‌రాజ్ గెలుపునకు కృషి చేయాలి


మాట్లాడుతున్న ఎంపీ నాగేశ్వరరావు

చింతకాని: మధిర బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ గెలుపునకు అందరూ కృషి చేయాలని ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు సూచించారు. మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టోకు మంచి స్పందన వస్తోందని తెలిపారు. ఈనేపథ్యాన ఇప్పటివరకు అమలు చేసిన పథకాలతో పాటు మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తే విజయం సాధించడం సులువవుతుందని చెప్పారు. రాష్ట్రంలో మరోసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి రావడం, కేసీఆర్ మూడో సారి సీఎం కావడం ఖాయమైపోయిందని తెలిపారు. అలాగే, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది సీట్లను బీఆర్‌ఎస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మండలంలోని పాతర్లపాడులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు గుగ్గిళ్ల వెంకటేశ్వర్లు కుటుంబాన్ని ఎంపీ నాగేశ్వరరావు పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ నలమల వెంకటేశ్వరరావు, సర్పంచ్ కాంద్ర పిచ్చయ్య, ఉపసర్పంచ్ తేలుకుంట్ల శ్రీనివాసరావుతోపాటు ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అలిగిన వేళలో..

బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా గురువారం అరోరోజు అలిగిన బతుకమ్మను పూజించారు. ఈ సందర్భంగా మహిళలు తక్కువ మంది బతుకమ్మలను తయారు చేసి నైవేద్యాలు సమర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్


సత్తుపల్లిటౌన్: మసీద్‌రోడ్డులో బతుకమ్మలతో మహిళలు..


ముదిగొండ: బతుకమ్మ ఆడుతున్న అంగన్‌వాడీలు


పెనుబల్లి : వీయంబంజర్‌లో..


కొణిజర్ల: కురమ బజార్‌లో..


విజయా ఇంజనీరింగ్ కళాశాలలో..

తనిఖీలు క్షుణ్ణంగా చేయాలి

వైరా: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పోలీస్ వారు ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద ప్రతీ వాహనాన్ని పకడ్బందీగా తనిఖీ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వైరా రిటర్నింగ్ అధికారి సత్యప్రసాద్ అన్నారు. వైరాలో గురువారం వైరా ఏసీపీ ఎంఏ.రహమాన్ ఆధ్వర్యంలో ఎన్నికల స్పెషలాఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తనిఖీలలో రాజకీయ నాయకులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వైరా సీఐ సాగర్ నాయక్, స్పెషలాఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు పాల్గొన్నారు.

50 మంది బైండోవర్

ముదిగొండ: మండలంలో పలు రాజకీయ పార్టీలకు చెందిన 50 మంది నాయకులపై గురువారం బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు. వారిని తహసీల్దార్ రామారావు ఎదుట హాజరుపరిచామన్నారు.

అవినీతి రహిత పాలనే లక్ష్యం


ప్రచారాన్ని ప్రారంభిస్తున్న రామలింగేశ్వర్‌రావు

తల్లాడ: అవినీతి లేని పరిపాలన అందించడమే తమ లక్ష్యంగా రానున్న ఎన్నికల్లో తాము పోటీ చేస్తున్నట్లు, ప్రజలు ఆదరించాలనీ బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర్‌రావు అన్నారు. తల్లాడలో గురువారం బీజేపీ ఇంటింటి ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరిగి బీజేపీ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ కమలం గుర్తుపై ఓటు వేసి అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు, నియోజకవర్గ నాయకులు మట్టా ప్రసాద్, బాస్కర్ల వీరంరాజు, తేజావత్ బాలాజీ నాయక్, నన్నపనేని శారద, గాదె కృష్ణారావు, రమేష్, నాగేశ్వర్‌రావు, యల్లంకి సుదాకర్, కృష్ణదుర్గారావు, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి


పోస్టల్ పథకాలు వివరిస్తున్న ప్రవీణ్‌కుమార్

పెనుబల్లి: పోస్టల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సత్తుపల్లి సబ్ డివిజన్ పోస్టల్ అధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. వియంబంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం తపాలాశాఖ ఆధ్వర్యంలో డాక్ కమ్యూనిటీ డెవలెంప్‌మెంట్ ప్రోగ్రాంను నిర్వహించి, పోస్టాఫీసు ద్వారా అందుతున్న సేవలను వివరించారు. ఈ సందర్భంగా పలు పథకాల గురించి వివరించారు. పోస్టల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన నాయకులు


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మధిర: మధిరకు వచ్చిన కేంద్ర న్యాయ, సాధికారత శాఖ మంత్రి నారాయణస్వామిని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. సీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించి చట్టబద్ధత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రిని సన్మానించారు. నాయకులు యాతాకుల రాజన్న, కూరపాటి సునీల్, కోట హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి


సత్తుపల్లిటౌన్: అవగాహన కల్పిస్తున్న అధికారులు


కల్లూరు ఎంపీడీఓ కార్యాలయంలో..

సత్తుపల్లిటౌన్: ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కమిషనర్ కె.సుజాత సూచించారు. సివిజిల్ యాప్, ఓటు హక్కు వినియోగంపై గురువారం సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో రంగవల్లులు, బతుకమ్మలతో అవగాహన కల్పించారు. ఎంపీడీఓ జయరాం, ఎంఈఓ బి.రాములు, సీడీపీఓ ఎ.కొండమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, మెప్మా సీఓలు ప్రసాద్, నరేష్, ఏఓ శ్రీనివాస్, ఏఈఓలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్తుపల్లి : కల్లూరు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఓటుహక్కు వినియోగంపై గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అధికారి బి.రవి, ఏపీఎం వెంకటరమారావు, వ్యవసాయ అధికారి రూప, ఏఈఓ నరేష్, మండల పరిషత్ సూపరింటెండెంట్ శర్మ, ఏపీఓ హేమామాలిని, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దుర్గాదేవికి పూజలు

దేవీశరన్నరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ మేరకు ఆలయాల్లో, మండపాల్లో గురువారం దుర్గాదేవికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. కరెన్సీ నోట్లతో, పూలతో వివిధ అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమపూజ, అభిషేకాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్


కారేపల్లి: దుర్గామాతకు పూజలు చేస్తున్న భక్తులు


సత్తుపల్లి: కుంకుమపూజలు చేస్తున్న భవాని మాలధారులు


ముదిగొండ: వల్లభిలో ధనలక్ష్మికి పూజలు


పెనుబల్లి : కనకదుర్గమ్మను పూజిస్తున్న భక్తులు


వైరారూరల్: మహాలక్ష్మిఅలంకరణలో అమ్మవారు


ఏన్కూరు: తూతకలింగన్నపేట రామాలయంలో రూ.9.50 లక్షలతో అలంకరించిన అమ్మవారు


తల్లాడ: అన్నపూర్ణాదేవి అవతారంలో కోటమైసమ్మ


చింతకాని: మత్కేపల్లి గ్రామంలో శ్రీ మహాచండీ దేవి అవతారంలో..


సత్తుపల్లిటౌన్: శ్రీలలితాత్రిపుర సుందరీదేవిగా అమ్మవారు


ఎర్రుపాలెం: తక్కెళ్లపాడులో..


కొణిజర్ల: పల్లిపాడులో..